PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

శనివారం 28-03-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 204 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## అన్ని రాష్ట్రాల సీఎంలతో రేపు మోదీ సమావేశం



**పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమయ్యింది.**

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమయ్యింది. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ (గ్రావీ వీశీసఱ) మార్చి 27న వర్చువల్‌గా సమావేశం కానున్నారు. శుక్రవారం సాయంత్రం 6.30గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో మాట్లాడనున్న ఆయన.. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్ అనుసరిస్తున్న విధానాలను వివరించనున్నట్లు సమాచారం. పేజీ 2లో ▶

## ట్రంప్ మూర్ఖానికి ప్రపంచదేశాలు మూల్యం



అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఈ సంవత్సరపు అతిపెద్ద విలన్లుగా ప్రపంచంలో అవతరించారు. తమ యుద్ధ దాహానికి ప్రపంచాన్ని బలి తీసుకున్నారు. ఆయుధ సంపత్తి ఉందికదా అని ఇరాన్‌పై విచ్చలవిగిగా జరిపిన బాంబు దాడిలో ఇప్పటికే ఇరాన్ బాగా దెబ్బతింది. ఇరాన్ దాడుల్లో గల్ఫ్ దేశాలు కూడా దెబ్బిన్నాయి. ఈ క్రమంలో ఏం సాధించారో ట్రంప్ ప్రపంచానికి చెప్పాలి. గతంలో ఇరాక్‌లో ఇలాంటి దడి చేసి సద్దాం హెస్సేన్‌ను ఉరేశారు. ఇక్కడ ఖమేనీని చంపేశారు. వీరి యుద్ధాలు ప్రపంచానికి సంకటంగా మారాయి. ట్రంప్ తీరుతో ప్రపంచం కొరివితో తలగోక్కున్నట్లుగా తయారయ్యింది. పేజీ 2లో ▶

# విద్య, పేదల వైద్యం

## మాకు అత్యంత ప్రాధాన్యాంశాలు: సీఎం రేవంత్‌రెడ్డి

**ప్రభుత్వ ఆస్పత్రులకు:**

## 927 కోట్లు

**ప్రైవేటు ఆస్పత్రులకు:**

## 1,480 కోట్లు



హైదరాబాద్: విద్య, పేదల వైద్యం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యాంశాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వైద్యానికి నిధులు కేటాయించి రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. శాసనసభలో సీఎం మాట్లాడారు.

గత ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ బకాయిలను పెండింగ్‌లో ఉంచిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పటివరకు తమ ప్రభుత్వం రూ.2,408 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేటు ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించినట్లు సీఎం వివరించారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.2,046 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని చెప్పారు. గతంలో ఈ చెక్కుల విషయంలో అవినీతి జరిగిందన్నారు. 27 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామన్నారు.

టీచింగ్ కాలేజీలకు రోగులు వెళ్లడం లేదని సీఎం అన్నారు. ఈ కాలేజీల నిర్వహణను గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని చెప్పారు. ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకొచ్చామని వివరించారు. పేజీ 2లో ▶

## నిమ్స్‌లో చికిత్స పొందుతున్న గద్దర్ భార్య విమల

**పరామర్శించిన భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్**



దివంగత ప్రజా గాయకుడు గద్దర్ సతీమణి విమల నిమ్స్ లో గాల్ బ్లాడర్ సమస్యతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. మూడు రోజుల క్రితం నిమ్స్ లో చేరిన విమల గారికి నేడు సర్జరీ జరగనుంది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ లు కొద్దిసేపటి క్రితం నిమ్స్ లో డైరెక్టర్ బీరప్పను కలిసి విమల కు అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. విమల వెంట కుమారుడు సూర్యం కుటుంబ సభ్యులు ఉన్నారు.

## బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి



2లో..

## కవిత కొత్త పార్టీ

## తెలంగాణ ప్రజా జాగృతి

**నేడు నిజామాబాద్ వేదికగా ప్రకటన**
**రాజకీయ నిర్ణయాలు ప్రకటించే అవకాశం**



2లో..

## ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి


**సర్వే నుంచి రిజిస్ట్రేషన్ వరకు.. అంతా ఒకే గొడుగు కిందకు**

**ఒకే క్లిక్‌తో సమస్త భూ సమాచారం**
**ప్రతి సర్వేనెంబర్‌కు భూధార్ నెంబర్**
**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

తెలంగాణ భూపరిపాలనలో సరికొత్త శకం ఆరంభం కాబోతోందని గత ప్రభుత్వ హయాంలో ధరణి తెచ్చిన చిక్కుముడులను విప్పుతూ, రైతులకు అత్యంత పారదర్శకంగా, సులభతరమైన సేవలు అందించడమే లక్ష్యంగా కొత్తగా రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ( ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మేనేజిమెంట్ సిస్టమ్) ను ఏప్రిల్ 2వ తేదీ నుంచి ఐదు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.



## తెలంగాణ స్పీకర్ ట్రైబ్యునల్‌కు హైకోర్టు నోటీసులు



హైదరాబాద్: ఎమ్మెల్యేల అనర్హత విషయంలో బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. స్పీకర్ ట్రైబ్యునల్‌కు, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, సంజయ్ కుమార్‌కూ నోటీసులు జారీ చేసింది. పార్టీ మారిన ఇద్దరిపై స్పీకర్ ట్రైబ్యునల్ చర్యలు తీసుకోలేదని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మారినా ఎలాంటి చర్యలూ తీసుకోలేదని వాదించారు. స్పీకర్ ట్రైబ్యునల్ నిర్ణయాన్ని రద్దు చేయాలని వాదించారు. కడియం, సంజయ్‌పై అనర్హత వేటు వేయాలని కోరారు. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను ఏప్రిల్ 16కి వాయిదా వేసింది.

# సంపాదకీయం

## ఉన్నత విద్యకు 'కొత్త' గ్రహణం

ఉన్నత విద్యా వ్యవహారాల నిర్వహణకు విశ్వవిద్యాలయాల నిధుల సంఘం(యూజీసీ) స్థానంలో ఒక కొత్త సంస్థను ఏర్పాటు చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం పూనుకున్నది. ఆ సంకల్పంతోనే 'వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్' (వీబీఎస్ఏ) బిల్లును ప్రతిపాదించింది. యూజీసీ మాజీ సభ్యుడుగా ఆ ఉన్నత విద్యా సంస్థ రద్దుకు నేను ఒక్క కన్నీటి బొట్టు కూడా కార్చను. ఎందుకని? యూజీసీ ఒక విఫల వ్యవస్థ. విద్యావేత్తలేకాదు, విధాన రూపకర్తలు సైతం ఈ విషయమై ఏకాభిప్రాయంతో ఉన్నారు. అయితే జాతీయ నూతన విద్యా విధానం (ఎన్‌పీఏ)--2020 వాగ్దానం చేసినట్టుగా యూజీసీ స్థానంలో ఒక నూతన నియంత్రణ వ్యవస్థగా వీబీఎస్ఏ ఆవిర్భవిస్తే దానికి నేను సంతోషంగా మద్దతునిస్తాను. ఎన్‌పీఏ వాగ్దానం చేసిన సంస్థ ఎలా ఉంటుందో కూడా ఒకసారి గుర్తుచేస్తాను: 'వ్యవస్థలో నిరోధ సమతౌల్యాలను వ్యవస్థీకరించి, ప్రయోజనాల సంఘర్షణను సాధ్యమైనంతగా తక్కువ స్థాయిలో ఉంచుతూ అధికారాల కేంద్రీకరణను రూపుమాపే స్వతంత్ర, సాధికార సంస్థ ఒకటి ఉన్నతవిద్యా వ్యవస్థకు అత్యవసరం'.విచారకరమైన విషయమేమిటంటే ప్రస్తుతం పార్లమెంటు స్థాయీ సంఘం పరిశీలనలో ఉన్న ప్రతిపాదిత వీబీఎస్ఏ బిల్లు ఎన్‌పీఏ దార్శనికతకు విరుద్ధంగా ఉన్నది. కొత్త నియంత్రణ నిర్మాణం అధికారాల కేంద్రీకరణకు దోహదం చేసేదిగా ఉన్నది. ఇది ఉన్నత విద్య కేంద్రీకరణ, అధికార యంత్రాంగం పెరుగుదల, ఉన్నత విద్య వాణిజ్యీకరణకు దారి తీసేదిగా ఉన్నది. మరింత స్పష్టంగా చెప్పాలంటే ప్రస్తుత యూజీసీ వ్యవస్థకంటే రాబోయే వీబీఎస్ఏ వ్యవస్థ మరింత అధమమైనది. ఉన్నత విద్య సమున్నత లక్ష్యాల పరిపూర్తికి అది దోహదం చేయగలదని భావించడం ఒక భ్రమ మాత్రమే. 2010--13 సంవత్సరాల మధ్య యూజీసీ గౌరవ సభ్యుడిగా ఉన్న కాలంలో దేశ ఉన్నత విద్యా వ్యవహారాల నిర్వహణ ఎలా ఉంటుందో, అవి ఎలా నిర్దేశితమవుతాయో చాలా దగ్గరగా పరిశీలించే అవకాశం నాకు లభించింది. యూజీసీ ఒక అవినీతికర, అసమర్థ సంస్థ. ప్రయోజనాల సంఘర్షణ కూడా యూజీసీలో ముమ్మరంగా ఉన్నది. యూజీసీకి బాధ్యత వహించే విద్యావేత్తలు కేంద్ర ప్రభుత్వంలోని ఒక మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ నుంచి ఫోన్ వస్తే చాలు, ఎంతో విధేయంగా లేచి నిలబడి మరీ మాట్లాడడం పరిపాటి. ఇది నమ్మవలసిన నిజం. యూజీసీ స్వయం ప్రతిపత్తి అనేది కాగితాలకే పరిమితమైన విషయం.

యూజీసీలో మొట్టమొదటి అధికారిక ప్రయోజనాల సంఘర్షణకు మార్గదర్శకాలను ఆమోదింపజేయడం ఆ సంస్థ గౌరవ సభ్యుడిగా నేను సాధించిన ఏకైక విజయం. వాటి ప్రకారం, యూజీసీ కమిటీల సభ్యులు తమకు ఏవైనా సంభావ్య ప్రయోజన వైరుధ్యాలు ఉంటే వాటిని ప్రకటించాలి. తమకు భాగస్వామ్యం లేదా ప్రమేయమున్న సంస్థలకు సంబంధించిన నిర్ణయాల నుంచి వైదొలగాలి. అయితే నేను ప్రవేశపెట్టిన ఈ విధానమే నన్ను యూజీసీ నుంచి తొలగించేందుకు దారితీసింది! రాజకీయ క్రియాశీలత అన్న ఆరోపణపై నన్ను తొలగించారు. చెప్పవచ్చినదేమిటంటే యూజీసీ వ్యవస్థ ఉన్నతస్థాయి నుంచి సకల అధర్మాచరణలతో భ్రష్టుపట్టిపోయింది. దాన్ని పై నుంచి కింది దాకా సర్వసమగ్రంగా సంస్కరించవలసిన అవసరమున్నది.

ఇది నా ఒక్కడి అభిప్రాయం మాత్రమే కాదు. 2009లో ప్రొఫెసర్ యశ్‌పాల్ నేతృత్వంలోని ఒక కమిటీ కూడా ఇటువంటి అభిప్రాయాన్నే వ్యక్తం చేసింది. 'భారతదేశంలో ఉన్నత విద్య పునరుద్ధరణ, పునరుజ్జీవనం' పేరిట ఉన్న ఆ నివేదికను ప్రస్తుత సందర్భంలో చదవడం సత్ఫలితాల నివ్వగలదు. ఉన్నత విద్య ఒక వ్యాపార సరుకుకాదని, అది ఒక ప్రజా ప్రయోజనమని ఆ నివేదిక పేర్కొంది. విశ్వవిద్యాలయం ప్రాథమిక ఉద్దేశం జ్ఞాన సృష్టి, విమర్శనాత్మక ఆలోచనను పెంపొందించడం, ప్రజాస్వామ్య విలువలను ప్రోత్సహించడమని స్పష్టం చేసింది. ఉన్నత విద్యారంగం లాభాపేక్షతో నడిస్తే ఆ సమున్నత లక్ష్యాలను సాధించలేమని యశ్‌పాల్ కమిటీ అభిప్రాయపడింది. ఉన్నత విద్యారంగంలో ప్రమాణాలు నాణ్యమైనవిగా ఉండాలంటే ప్రభుత్వం నిధులు ఉదారంగా అందించాలని, విద్యా వ్యాపారీకరణ, విద్యా ప్రమాణాల పతనాన్ని అరికట్టేందుకు కఠినమైన నియంత్రణ ఉండాలని నివేదిక సిఫారసు చేసింది.

ప్రస్తుత వీబీఎస్ఏ బిల్లు ప్రతిపాదనలు యశ్‌పాల్ కమిటీ సిఫారసులకు విరుద్ధంగా ఉన్నాయి. ఈ బిల్లు చట్టంగా అమలులోకి వస్తే మూడు ప్రతికూల పరిణామాలు ఏకకాలంలో సంభవిస్తాయి: ఉన్నత విద్యా సంస్థలు స్వతంత్ర ప్రతిపత్తిని కోల్పోతాయి; బోధనా సిబ్బందికి విద్యా సంబంధ స్వేచ్ఛ కొరవడుతుంది; ఉన్నత విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం తగ్గిపోతుంది. ఇవి ఉన్నత విద్య ప్రజా ప్రయోజనాలను నెరవేరుస్తాయా? సామాజిక న్యాయానికి దోహదం చేస్తాయా? సమాధానాలు స్పష్టమే.

ఉన్నత విద్యా వ్యవస్థకు సంబంధించి కొత్త శాసన నిర్మాణంగా ఉద్దేశించినప్పటికీ వీబీఎస్ఏ బిల్లు నిజానికి 2018లో పార్లమెంటులో ప్రవేశపెట్టిన భారత ఉన్నత విద్యా కమిషన్ (హెచ్ఈసీఐ) కొత్త అవతారమే, సందేహం లేదు. హెచ్ఈసీఐ బిల్లు శాసనంగా రూపుదాల్చినప్పుడు అధికారాలు కేంద్రీకృతమై ఉన్నత విద్యావ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తిని, నిధుల లభ్యతను కోల్పోతుందని విద్యావేత్తలు, విద్యార్థిలోకం, రాజకీయ పక్షాల నుంచి తీవ్ర భయాందోళనలు వెల్లువెత్తడంతో ప్రభుత్వం ఆ బిల్లును ఉపసంహరించుకోక తప్పలేదు. అధికారాల కేంద్రీకరణ సమస్య గురించి నేటి కొత్త బిల్లు పట్టించుకోలేదు. పైగా అదే లక్ష్యాన్ని --అధికారాల కేంద్రీకరణ-- సాధించేందుకు మరింత సంక్లిష్ట సంస్థలను సృష్టించింది. సర్వాధికార హెచ్ఈసీఐకు బదులుగా మూడు వేర్వేరు సంస్థల --రెగ్యులేటరీ కౌన్సిల్, అక్రిడిటేషన్ కౌన్సిల్, అకడమిక్ స్టాండర్స్ కౌన్సిల్-- ను పర్యవేక్షించే వీబీఎస్ఏ అనే సర్వోన్నత సంస్థ ఉనికిలోకి రానున్నది. అయితే అధికారాల కేంద్రీకరణ అనే మౌలిక లక్ష్యంలో ఎటువంటి పట్టు విడుపులు లేవు. ఆ మాటకొస్తే ఇది గతంలో కంటే మరింత దృఢతరమైనది. నాలుగు కీలక విషయాలలో ఈ మార్పును స్పష్టంగా చూడవచ్చు.

మొదటిది: ఈ కొత్త సంస్థల --జాతీయ విద్యా నియంత్రణ మండలి, జాతీయ అక్రిడిటేషన్ కౌన్సిల్, ఉన్నత విద్యా నిధుల మండలి, సాధారణ విద్యా మండలి-- వ్యవస్థకు ఎటువంటి స్వతంత్ర ప్రతిపత్తి లేదు. ఇవి వేర్వేరు విభాగాలే కానీ స్వతంత్రమైనవి కావు. వీబీఎస్ఏ, అది పర్యవేక్షించే మూడు సంస్థలు నిర్మాణ పరంగా ఒకే విధమైనవి. సంస్థ చైర్మన్‌ను, సభ్యులను పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే నియమిస్తుంది. రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు ప్రాతినిధ్యం వహించేవారిని కూడా కేంద్ర ప్రభుత్వమే నియమిస్తుంది. తన ఇష్టానుసారం చైర్మన్, సభ్యులను తొలగించే అధికారం, మొత్తం కమిషన్‌ను కొనసాగించడం లేదా రద్దు చేసే అధికారం కేంద్రానికి ఉన్నది. తమ రాజకీయ యజమానుల తరఫున కొంతమంది ఐఏఎస్ అధికారులు వీబీఎస్ఏ వ్యవహారాలను నియంత్రిస్తారు.రెండోది: ఉన్నత విద్యావ్యవస్థ నియంత్రణ 'సులభంగా, పటిష్ఠంగా' ఉంటుందని నూతన విద్యా విధానం--2020 ఇచ్చిన హామీకి విరుద్ధంగా వీబీసీఏకు బలవంతంగా జోక్యం చేసుకునే అధికారాలను కల్పించారు. గతంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కు గానీ, మరే ఇతర ఉన్నత విద్యా నియంత్రణ సంస్థకు గానీ ఇటువంటి అధికారాలు లేవు. తన పర్యవేక్షణలోని మూడు సంస్థల సిఫారసుల మేరకు ఉన్నత విద్యా సంస్థలు, వాటి నిర్వాహకులను శిక్షించేందుకు, ఒక డిగ్రీకి గుర్తింపును రద్దు చేసేందుకు, ఒక కళాశాల లేదా ఒక విశ్వవిద్యాలయాన్ని మూసివేయాలని ఆదేశించేందుకు వీబీసీఏకు సంపూర్ణ అధికారాలు ఉన్నాయి.

మూడోది: సమాఖ్య నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడమనేది వీబీఎస్ఏ బిల్లులోని ఒక ప్రధాన ప్రతికూల అంశం. బహుశా అది దాని అత్యంత చెడ్డ లక్షణమని చెప్పవచ్చు. ఇప్పటికీ అత్యధిక విద్యార్థులు ఉండే ఉన్నత విద్యా సంస్థలకు నిధులు మంజూరు చేస్తూ వాటి వ్యవహారాలను పర్యవేక్షిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలకు వీబీఎస్ఏను నడపడంలో ఎటువంటి ప్రమేయం ఉండదు. 15 మంది సభ్యులలో ఒక స్థానానికి ఏటా ఒకరిని ఎంపిక చేయడం మినహా మరెలాంటి ప్రమేయానికి ఆస్కారం లేదు. ఇది కూడా వీబీఎస్ఏ ఆధ్వర్యంలోని మూడు సంస్థలకూ వర్తించదు. 2018 బిల్లు ఒక బలహీన సంప్రదింపుల వేదికను సమకూర్చింది. కేంద్ర విద్యామంత్రితో పాటు రాష్ట్ర ఉన్నత విద్యా మండళ్ల

## కవిత కొత్త పార్టీ తెలంగాణ ప్రజా జాగృతి

నిజామాబాద్,: తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తూ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తన సొంత రాజకీయ పార్టీని ప్రకటించేందుకు సిద్ధమయ్యారు. తన రాజకీయ ప్రస్థానానికి పునాది వేసిన నిజామాబాద్ వేదికగానే ఈ కీలక నిర్ణయాన్ని వెల్లడించబోతున్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిజామాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో నిర్వహించే అధికారిక సమావేశంలో 'తెలంగాణ ప్రజా జాగృతి' పేరుతో కొత్త పార్టీని ఆమె ప్రకటించనున్నారు. పార్టీ ఆవిర్భావ వేడుకల తేదీని కూడా అదే వేదిక నుంచి వెల్లడించేందుకు సర్వం సిద్ధమైంది. రాబోయే నెలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో పార్టీ జెండా, అజెండా , పార్టీ గుర్తును ప్రజల ముందుకు తీసుకురావాలని కవిత భావిస్తున్నారు. ఈ పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పెద్ద ఎత్తున చేరికలు ఉండేలా ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశారు. కేవలం పార్టీ ప్రకటనకే పరిమితం కాకుండా, కవిత రాబోయే ఎన్నికల్లో ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారనే అంశంపై కూడా ఈ సమావేశంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. గతంలో నిజామాబాద్ ఎంపీగా ఐదేళ్ల పాటు పనిచేసిన అనుభవం ఉండటంతో, అదే పార్లమెంట్ పరిధిలోని బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆమె బరిలోకి దిగుతారని రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.

కవిత ఈ కొత్త ప్రస్థానాన్ని ప్రారంభించాలని నిర్ణయించుకోవడంతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలలో ఒక్కసారిగా గుబులు మొదలైంది. ముఖ్యంగా బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ వంటి నేతలు కవిత నిర్ణయంతో ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. కవిత వెంట ఎంతమంది కీలక నేతలు నడుస్తారు, ఎంతమంది మాజీ ఎమ్మెల్యేలు ఆమె పార్టీలో చేరతారనేది ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తెలంగాణలో మూడో ప్రత్యామ్నాయంగా ఎదిగే లక్ష్యంతో వస్తున్న ఈ కొత్త పార్టీ, భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయ సమీకరణాలను ఏ విధంగా మారుస్తుందో వేచి చూడాలి.

## ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి

గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , ఎన్ఐసి అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచన మేరకు తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా భూపరిపాలన సేవలను మరింత వేగవంతంగా అందించడానికి రెవెన్యూ. స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ , సర్వే విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ భూభారతి పోర్టల్‌ను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి భూలావాదేవీ వివరాలు కనిపించేలా పారదర్శకంగా ఈ పోర్టల్‌ను రూపొందించినట్లు వెల్లడించారు. ఈ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ను నారాయణపేట జిల్లా కొస్గి, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలాల్లో వచ్చేనెల 2వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ పైలట్ మండలాల్లో మెరిట్–డీమెరిట్ లను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి అవసరమైన మార్పులు చేర్పులు చేసి రెండవ దశలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అలాగే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలిపి భూభారతి పోర్టల్‌ను కూడా తీసుకురావడం జరిగిందన్నారు. భూభారతి చట్టంలో పేర్కొన్నవిధంగా వ్?వసాయ భూములకు సంబంధించి క్రయ విక్రయదారులకు ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాపును జతపరచే నిబంధనను ఈ ఐదు మండలాల్లో అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.తద్వారా రాష్ట్రంలో భూవివాదాలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతి సర్వే నెంబరుకు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ నెంబర్‌ను కూడా ఇస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా నక్షాలేని ఐదు గ్రామాల్లో రీసర్వే నిర్వహించి భూధార్ నెంబర్‌ను కేటాయించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నాకూడా ప్రజా కోణంలోనే ఉంటుందన్నారు. ఒక క్లిక్ తో రైతులకు సంబంధించిన భూముల పూర్తి సమాచారం లభించేలా చాలా సులువుగా, సులభతరంగా ఉండేలా ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను రూపొందించామని ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయిన వెంటనే కావలసిన సమాచారం లభిస్తుందన్నారు. అదేవిధంగా ఈ పోర్టల్‌లో ప్రధానంగా సమాచారం సేవలు, సర్వే సేవలు, కరెక్షన్ సేవలు, అప్పీల్ సేవలు, రిజిస్ట్రేషన్ సేవలతోపాటు సిటిజన్ డాష్ బోర్డు సేవలకు సంబంధించి మైల్యాండ్ పోర్ట్‌ఫోలియో, నాలా ఆర్డర్స్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ వివరాలు, ఫీడ్‌బ్యాక్, సంబంధిత అధికారుల వివరాలు, ఆర్వోఆర్, భూధార్ నెంబర్, దరఖాస్తు వివరాలు, మ్యుటేషన్, ఈసీ, మార్కెట్ విలువ, విలేజ్ మ్యాప్, ప్రతి సర్వేనెంబర్‌కు మ్యాప్, ఆర్వోఆర్, గ్రామాల నక్షా, పాస్ బుక్ కరెక్షన్, వంటి పూర్తి సమాచారం, సేవలు లభించేలా మూడు విభాగాలను అనుసంధానం చేస్తూ భూభారతి పోర్టల్ ను పూర్తి స్దాయిలో ప్రజలకు చేరువ చేయబోతున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్, ఇతర భూసేవలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్నప్పటి నుంచి ఆ ప్రక్రియ పూర్తయ్యేవరకు ప్రతి స్టేజ్ లో దాని వివరాలను తెలియజేస్తూ ఎస్.ఎమ్.ఎస్ ద్వారా ఖాతాదారునికి సమాచారం కూడా అందుతుందన్నారు. ధరణి పోర్టల్‌లో 36 మాడ్యూల్స్ ఉండగా భూభారతి పోర్టల్‌లో ఒకే ఛాప్టర్ కింద తీసుకువచ్చామన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, ఎన్ఐసి అధికారులు పాల్గొన్నారు.

## విద్య, పేదల వైద్యం మాకు అత్యంత ప్రాధాన్యాంశాలు: సీఎం రేవంత్‌రెడ్డి

విదేశాల్లో నిపుణులైన వైద్యుల సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. గోషామహల్‌లో 30 ఎకరాల్లో రూ.3వేల కోట్లతో ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నామన్నారు. ఆ పనులు వేగంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామన్నారు.

## బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

దిల్లీ: ఏపీలోని మార్కాపురం జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బస్సు ప్రమాదంలో పలువురు సజీవదహనం కావడం అత్యంత విషాదకరమని మోదీ అన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.2లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు.

ప్రధానమంత్రి సురక్షిత భీమా యోజన ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకాలను బ్యాంకు ఖాతాల ద్వారా అమలవుతున్న ఈ స్కీములపై అవగాహన కల్పిస్తున్న చేనేత జౌళి శాఖ కోఆర్డినేటర్ వేమూల మార్కండేయులు పిలుపు..



## ట్రంప్ మూర్ఖానికి ప్రపంచదేశాలు మూల్యం !

మొదటి పేజీ తరువాయి

ఇరాన్‌ను లొంగదీసుకుంటానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. క్రమంగా వెనక్కి జారుకున్నారు. చర్చలు జరుగుతు న్నాయని, ఐదు రోజులపాటు యుద్ధానికి విరామం ఇస్తున్నామని ప్రకటించారు. అయితే, ఇరాన్ మాత్రం.. యుద్ధం మొదలైనప్పటి నుంచీ ఇప్పటి వరకూ.. తమకూ అమెరికాకు మధ్య ఎటువంటి చర్చలు జరగలేదని, తాము చర్చలకు సిద్ధంగా లేమని స్పష్టం చేసింది. మీరు దాడులు మొదలు పెట్టి మీరే షరతులు పెడతారా అని నిలదీసింది. మేమూ షరతలు పెడతామని చెప్పింది. మొత్తమ్మీద, ట్రంప్ మాటలకు విశ్వసనీయత లేద ని, రోజుకో మాట మాట్లాడటమే ఆయన తీరని మరోసారి రుజువైంది. ఏదేమైనా.. ట్రంప్ వెనక్కి తగ్గటం మాత్రం కాదనలేని వాస్తవం. ట్రంప్ తీరుపై స్వదేశంలోనూ తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇజ్రాయిల్ కోల్పోయిందేమీ లేదు క ఆనీ, అమెరికా భారీగా నష్టాన్ని మూటగట్టుకుంది. ఓ రకంగా చెప్పాలంటే యుద్ధంలో ఇరాన్ గెలిచిందనే చెప్పాలి. ఇరాన్ మీద కయ్యానికి కాలు దువ్వినప్పుడు అమెరికా–ఇజ్రాయెల్ లకు ఓ స్పష్టమైన లక్ష్యం లేదు. ఖమేనీ సారథ్యంలోని ప్రభుత్వాన్ని పడగొడతామని ఒకసారి, ఇరాన్ అణ్వాయుధాలను తయారు చేయకుండా చూడటం అని మరోసారి, ఇరాన్ నుంచి అమెరికాకు ముప్పు పొంచి ఉందని, ఆ దేశాన్ని లొంగదీసుకుంటామని ఇంకోసారి.. ఇలా పూటకో మాట చెప్పారు ట్రంప్. మరోవైపు, తమ మీద రుద్దిన ఈ యుద్ధాన్ని ఎదుర్కొని తమ దేశ సమగ్రతను కాపాడుకునే ఏకైక, స్పష్టమైన లక్ష్యంతో ఇరాన్ యుద్ధంలోకి దిగింది. అంతులేని యుద్ధాలకు ముగింపు పలుకుతానని, అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుస్తానంటూ రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్.. అమెరికాకు ఏ విధంగానూ అవసరం లేని యుద్ధం చేస్తున్నారన్న భావన అమెరికన్లలో వ్యాపించింది. తాము కట్టిన పన్నుల్ని నెతన్యాహూ కోసం ఎందుకు ఖర్చు చేస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు, అమెరికాలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంత పెరిగాయి. స్థిరచిత్తం లేని ట్రంప్ మాటలతో, చేతలతో అమెరికా అధ్యక్ష పదవి ఓ జోకులాగా తయారైంది. స్వయంగా ట్రంప్ మద్దతుదారులు కూడా ఈ యుద్ధాన్ని సమర్థించటం లేదు. సర్వేల్లో ట్రంప్ ప్రజాదరణ రోజురోజుకీ దిగజారుతోంది. మరోవైపు, ఈ ఏడాది చివర్లో అమెరికా ప్రతినిధుల సభకు ఎన్నికలు జరగనున్నాయి. అధికారపక్షమైన రిపబ్లికన్ పార్టీకి పరిస్థితులు ఏమాత్రం సానుకూలంగా లేవన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే, తాజాగా వెనక్కి తగ్గారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వెనెజువెలాలో అధ్యక్షుడు మదురో అధికారిక నివాసంపై దాడి చేసి రాత్రికి రాత్రి కిడ్నాప్ చేసి అమెరికాకు తీసుకొచ్చిన ట్రంప్.. ఇరాన్ మీద కూడా అదే ఎ÷–లాన్ అమలు చేయాలని భావించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ రాజధాని టెహ్రాన్‌లో సైనిక, పౌర ఉన్నతాధికారులతో సమావేశమైన తరుణంలో వారి మీద అమెరికా, ఇజ్రాయెల్ అకస్మాత్తుగా బాంబులు కురిపించాయి. వారిని హత్య చేసి యుద్ధం ప్రారంభించాయి. ఖమేనీ హత్య తర్వాత.. అప్పటి వరకూ ఉన్న అంతర్గత విభేదాలు, ప్రభుత్వం మీద ఉన్న అసమ్మతిని కూడా పక్కనపెట్టి.. దేశ పరిరక్షణకు యావత్ ఇరాన్ ఒక్కటైంది. ఆ దేశంలోని ప్రతీ పట్టణంలో.. ఓవైపు క్షిపణులు, బాంబులు పడుతున్నా కూడా బెదరకుండా.. రోడ్ల మీదికి పెద్ద సంఖ్యలో వచ్చి ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తూ ర్యాలీలు జరిపారు. ఇప్పటికీ ఇవి కొనసాగుతున్నాయి. ఇరాన్ బలాబలాలేమిటి అన్నది సమగ్రంగా సమీక్షించకుండానే ట్రంప్ ఈ యుద్ధంలోకి దిగారు. అమెరికా సైన్యాధికారులతో సంప్రదించలేదు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నేతృత్వంలోని శక్తిమంతమైన యూదు లాబీ మాటలువిని ట్రంప్ యుద్ధం నిర్ణయం తీసుకున్నారని స్వయంగా అమెరికా ఉగ్రవాద నిరోధక విభాగం డైరెక్టర్ జో కెంట్ వెల్లడించి నిరసనగా పదవికి రాజీనామా చేశారు. గల్ఫ్ మొత్తానికి యుద్ధాన్ని విస్తరిస్తుందని ట్రంప్, నెతన్యాహు ఊహించి ఉండరు. ఇక హొర్ముజ్ జలసంధిని అడ్డుకోవటం ద్వారా ఇరాన్ తన వద్ద ఉన్న బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించింది. దీంతో యుద్ధం ప్రభావం యావత్ ప్రపంచం మీద పడింది. దీనికి ట్రంప్ దూకుడే కారణం. ప్రపంచం యావత్తూ గ్యాస్, ఇంధనాల కొరతతో అల్లుడుతోంది. ఆయా దేవాల ఆర్థిక స్థితి దారుణంగా పడిపోయింది. ఇప్పట్లో ఈ నష్టాల నుంచి కోలుకోవడం ఎవరికైనా కష్టమే.

## మార్కాపురం మృతులకు కేబినేట్ సంతాపం

:ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ఏపీ కేబినెట్ భేటీలో చర్చించారు. మృతుల కుటుంబాలకు మంత్రివర్గం ప్రగాఢ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా బస్సు ప్రమాద బాధితులకు ఏపీ ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది. క్షతగాత్రులకు అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించాలని మంత్రులు, అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. బస్సు ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మార్కాపురం మండలం రాయవరం సమీపంలో గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 14 మంది సజీవ దహనం అయ్యారు. ప్రైవేటు బస్సు, టిప్పర్ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో 35 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరిలో 14 మంది చనిపోగా.. 21 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రులకు తరలించారు. అయితే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

## అన్ని రాష్ట్రాల సీఎంలతో రేపు మోదీ సమావేశం

మొదటి పేజీ తరువాయి

**ఆ సీఎంలు దూరంగా..**

వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు (ఙాంంవఎశ్రీఎ ఙశ్రీవష్‌ఱశీఅం) జరగనున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్లు తెలిసింది. అయితే, ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ సెక్రటరీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ప్రధాని–సీఎంల వీడియో కాన్ఫరెన్స్‌లో తీసుకున్న వివరాలను సీఎస్‌లకు వెల్లడించి.. ఆయా రాష్ట్రాల్లో అమలు చేసేలా కేబినెట్ సెక్రటరీ సూచించనున్నట్లు సమాచారం.ఇటీవల పార్లమెంటు ఉభయసభల్లో మాట్లాడిన ప్రధాని మోదీ.. యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశాలున్నాయన్నారు. ఇది పరీక్షా సమయమేనని తెలిపారు. సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమ్ ఇండియాలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధమై ఉండాలని కోరారు. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశానికి సిద్ధమవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## బస్సు కండిషన్‌పై ముందే హెచ్చరించిన ప్రయాణికులు

ప్రమాదం నేపథ్యంలో కీలక విషయం వెల్లడైంది. బస్సు కండీషన్‌పై అందులోని ప్రయాణికులు ముందుగానే ఆందోళన వ్యక్తం చేశారు. కండీషన్ సరిగా లేదని డ్రైవర్‌తో చెప్పారు. దీంతో బస్సు సిబ్బంది యర్రగొండపాలెం వద్ద గంటసేపు నిలిపి మరమ్మతులు చేశారు. అనంతరం బయల్దేరిన కొంత సమయం తర్వాత మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద ఈ ఘోరం జరిగిపోయింది. బస్సు డ్రైవర్‌ను అధికారులు విచారిస్తే స్టీరింగ్ స్ట్రక్ అయిందని చెప్పినట్లు తెలిసింది.

# వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం.

- వేడుకల్లో పాల్గొన్న పలువురు ప్రముఖులు.

మేకార్తి దినపత్రిక మార్చి 27సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల పట్టణంతో పాటు గ్రామాలలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా శుక్రవారం రామాలయం, ఆంజనేయ స్వామి వార్ల దేవాలయాల వద్ద సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆకునూరు గ్రామంలోని 2వ వార్డు పరిధిలో ఉన్న రామాలయంలో వందలామంది భక్తుల మధ్య స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మృత్యుంజయ శర్మ, న్యాయవాది జేఏసీ చైర్మన్ భైరవబట్ల చక్రధర్ శర్మ పంతులు ఆధ్వర్యంలో సర్పంచ్ కొమ్ము రవి దంపతుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం జరిపించగా పురోహిత పండితుల చేత వేదమంత్రోచ్ఛారణల మధ్య కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేర్యాల రెవెన్యూ డివిజన్ చైర్మన్ చక్రదారి మాట్లాడుతూ.. ప్రజలను కన్న బిడ్డల వలె చూస్తూ సమస్యల పరిష్కారంలో దక్షత చూపించిన శ్రీరాముడు అప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థలో పరిపాలన చేశారు అని అన్నారు. తండ్రి మాట జవదాట కుండా వుంటూ, తమ్ముని పట్ల ప్రేమ, ఆంజనేయులు పట్ల అభిమానం ప్రదర్శించారని, శ్రీరామున్ని పరిపాలన, నడక, ఆదర్శం అందరూ పాటించాలని చక్రదారి సూచించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉప సర్పంచ్ కడారి పల్లవి భాస్కర్, వార్డు సభ్యులు నూనె శేఖర్, అందె లక్ష్మి కిష్టయ్య, సూర అనిత సంపత్, జూపల్లి కార్తిక్ రెడ్డి, తాటికొండ శేఖర్ యాదవ్, ఎండి. హైమద్, భూమని భాస్కర్, ఘనపురం బాలనర్సవ్వ అంజయ్య, మంతపురి భాగ్య సత్తయ్య, స్వర్గం



రాజేష్, ఉళ్లేంగల సేవా ట్రస్ట్ చైర్మన్ ఉళ్లేంగల ఏకానందం, సీనియర్ జర్నలిస్టులు తుంగ పవన్ కుమార్, అనుముల నర్సిరెడ్డి, అందె అశోక్, కొమ్ము యాదయ్య, గ్రామ పెద్దలు అందె నాని బాబు, వెలుగల రఘువీర్, జంబుల వెంకట్ రెడ్డి, బోయిని రాజు, తాటికొండ యాదయ్య, ఆకుల రాజు, ఉడుత ఐలయ్య, పల్లె కనకయ్య, తాటికొండ రాములు, రణం వెంకటేశ్వర్లు, ఉళ్లేంగల వెంకటాద్రి, పుప్పాల మహేందర్, పాల బాలరాజు, భూమని బాలరాజు, కంతుల నరసయ్య, ఉళ్లేంగల దేవదాసు, అవ్వల్ శ్రీనివాస్, అనుముల రాజశేఖర్, కొంక శశిధర్, జోగిపర్తి రాజు, పోరండ్ల వెంకటేశ్వర్లు, గాజులు సత్యం, శిగుళ్ల కొమురయ్య, తోకల గట్టుమల్లు, తోకల వెంకటేష్, పోరండ్ల ప్రశాంత్, మెంటే భూమయ్య, గోనెపల్లి రాజు, అనుముల రాజశేఖర్, పౌడాల హరికృష్ణ, గ్రామస్తులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీతా రామచంద్ర స్వామి కళ్యాణం.

మేకార్తి దినపత్రిక మార్చి 27 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



శ్రీ మార్కండేయ హనుమాన్ దేవాలయములో శ్రీ రామ నవమి సందర్బంగా శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణం అంగరంగా వైభవం జరిగినది. ఈ కార్యక్రమం లొ సమాజం అధ్యక్షులు కొక్కుల సురేందర్ కార్యదర్శి పాము బాలనర్సయ్య కోశాధికారి మలిపెద్ది వెంకటేశ్వర్లు జిల్లా ఉపాధ్యక్షులు ఆడెపు చంద్రయ్య జిల్లా కార్యదర్శి దూడం వెంకటేశం జిల్లా ఈ సి మెంబర్ నాగుల వెంకటేశం పద్మశాలి యువజన సంఘము అధ్యక్షులు ఆడెపు మహేష్ కార్యదర్శి గొనె శివ కోశాధికారి ఆడెపు శంకర్ గొనె బిక్షపతి కూడిక్యాల నరేష్ ఆడెపు నరేష్ యాదగిరి కుల పెద్దలు భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమస్త సృష్టి మనుగడకు కారణమైన గంగమ్మకు నా అక్షరాభిషేకం.

- త్రివిక్రమ శర్మ.
- జలం జీవన గళం.

మేకార్తి దినపత్రిక మార్చి 27 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



నీలి నీలి గగనాన్ని తాకాలని చల్లగాలి ఆరాటం నేల తల్లి పాదాలు కడగాలని వాన చినుకు ఉబలాటం ఏరులై సెల ఏరులై నదిగా మారాలని వాన జల్లు పరితాపం నదులై నందనవనాలై విలసిల్లాలని గంగమ్మ తల్లి పోరాటం జలసిరులన్నీ జలధిగా మారి అనంత అఖాతమై నేలనంత విస్తరించాలని నదుల ఉబలాటం అంతులేని అఖాతాన్ని ఆవిరి కౌగిట బంధించాలని పైకెగిసిన నీటి తెమ్మెర పోరాటం గాలి గమనంతో.జత కలిసి గమకాలాడుతూ గగనాన్ని చేరాలని సమీరపు సన్నిహిత్యం కోరిన తుంపరలు జత చేరిన మేఘమాలతో దోబూచులాడే మంద పవనాలు .దూది పింజాలై ఆకాశమంత విస్తరించినా తన వల్లే కారు మేఘమై అవని అంతా కలియ కురిసిన తన వల్లే జల జల కురిసిన జడివానలు భూమాత ఒడిని చేరు జల సిరులు నేల తల్లిఒళ్ళంతా తనివి తీరా తడిమి వాగులు వంకలై.. ఏరులు సెల ఏరులై నదులై జలధులై ఉప్పొంగి......పుడమి గర్భం చీల్చుకుని నేలంతా విస్తరించి భూగర్భ జలమై జనాల జీవన గతిలా నిలిచిన జల రాసుల....... వర్ణింపగ నేనెంత అనంత జలదిలో నీటి బిందువంత. రచన... త్రివిక్రమ శర్మ గ్రామం.. చిట్యాల, మండలం.. చేర్యాల, జిల్లా.. సిద్దిపేట

# అంగరంగ వైభవంగా సీతారామచంద్రస్వామి కళ్యాణం

- హాజరైన మాజీ శాసనసభ్యులు మృత్యుంజయం,..
- న్యాస్కబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు...

మేకార్తీ దినపత్రిక మార్చి 27 గంభీరావుపేట మండల రిపోర్టర్





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలోఅంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం మహోత్సవం ఆలయ చైర్మన్ మల్లు గారి నర్సాగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం, కొండూరి రవీందర్రావు ముఖ్యఅతిథిగా హాజరు అయినారు, ఈ కళ్యాణ మహోత్సవానికి మండల ప్రజలు కాక వివిధ జిల్లాల నుండి హాజరై కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించారు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, ఈ కళ్యాణ మహోత్సవానికి అన్నదాతలుగా నిలిచిన ఆక్స్ఫర్డ్ యాజమాన్యం, మరియు లడ్డూ వితరణ స్పందన సేవా సంస్థ, , 2000-2001 రామసేతు బ్యాచ్, పాయసము మజ్జిగ వితరణ చేసినరు రజక సంఘం , వారు కూడా మజ్జిగ వితరణ చేశారు వారికి ఆలయ చైర్మన్ మల్లు గారి నర్సా గౌడ్ మరియు దేవాలయం కమిటీ వారికి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు, సాయంత్రం పూర్వవీధుల్లో ప్రజల దర్శనార్థం స్వామి వారు దర్శనంఇస్తారు

# తుక్కాపూర్ కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం.

మేకార్తి దినపత్రిక సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.



.కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి..తోగుట మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సిద్ధి వినాయక ఆధ్వర్యశీలో సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి ఆలయంలో కన్నుల పండుగగా శుక్రవారం రోజున జరిగింది .కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు గ్రామ పుర వీధులలో డప్పు చప్పులతో స్వామివార్లను ఊరేగింపు నిర్వహించి దేవాలయ ప్రాంగణంలో అందంగా అలంకరించిన కళ్యాణ మండపంలో అర్చకులు కళ్యాణ క్రతువును జరిపించారు. కమనీయ కళ్యాణానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను,అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో తోగుట సీఐ లతిఫ్,ఎస్ ఐ రవికాంత్ దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మెన్ గాంధారి నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి,మహిపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.

మేకార్తి దినపత్రిక మార్చి 27 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



శ్రీరామ నవమి సందర్భంగా జనగామ పట్టణ కేంద్రంలోని పలు వార్డులలో ఘనంగా నిర్వహించిన సీతారామచంద్రుల కళ్యాణ మహోత్సవాలకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భక్తులతో కలిసి పూజా కార్యక్రమాలలో పాల్గొని, సీతారాముల ఆశీస్సులు అందుకున్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన వేడుకలను సందర్శిస్తూ ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరుకల్యాణ మహోత్సవం .

మేకార్తి దినపత్రిక మార్చి 27 ప్రతినిధి.



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరుకల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు కుటుంబ సమేతంగా ఈ వేడుకలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. స్వామి వారిని దర్శించుకుని ఆశీర్వచనం తీసుకున్నారు. మిథిలా స్టేడియంలో జరిగిన ఈ తిరుకల్యాణ మహోత్సవంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు గారు, కొండా సురేఖ గారు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు, ధనసరి అనసూయ సీతక్క గారు, వాకిటి శ్రీహరి గారు, ఇతర ప్రజా ప్రతినిధులు, డీజీపీ శివధర్ రెడ్డి గారు, ఉన్నతాధికారులు, అశేషంగా భక్తులు పాల్గొన్నారు.శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ విస్తరణ కోసం తొలిదశ 351 కోట్లతో అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి గారు భూమిపూజ నిర్వహించారు. ఇందులో 180 కోట్లతో ఆలయ విస్తరణ, మౌలిక సదుపాయాల కల్పన, 96 కోట్లతో ఆలయ పరిసరాల అభివృద్ధి, 75 కోట్లతో గోదావరి ఘాట్ అభివృద్ధి వంటి పనులు చేపట్టనున్నారూ

# ఘనంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం

మే కార్తి దినపత్రిక మార్చి 27 చందుర్తి మండల రిపోర్టర్,



చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత అంగరంగ వైభవంగా జరిగాయి, గ్రామాల్లో ఉన్న రామాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఆలయాల్లో సీతారాముల కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ ఘట్టాన్ని వీక్షించేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివచ్చారు. చందుర్తి మండల కేంద్రంలో రాములోరి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు అభిజిత్ లగ్నంలో సీతారాముల కళ్యాణం జరిగింది. కళ్యాణం కనులారా చూసేందుకు మండల కేంద్రం లోని పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. అలాగే గ్రామాలలో కూడా సీతారామ చంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని వీక్షిస్తున్నారు . ఇట్టి కార్యక్రమంలో హనుమాన్ స్వాములు మరియు భక్తులు గ్రామ ప్రజలు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# దమ్మునపేట లో ఘనంగా సీతారాముల కళ్యాణం

- సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో...



మేకార్తి దినపత్రిక మార్చి 27 గంభీరావుపేట మండల రిపోర్టర్

కన్నుల పండగ రాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామంలోని గుట్ట పై నున్నటువంటి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కన్నుల పండగ నిర్వహించారు, ఈ కళ్యాణ మహోత్సవానికి దమ్మన్నపేట సర్పంచ్ చంద్రశేఖర్ శేఖర్ రెడ్డి తో పాటు గ్రామ పెద్దలు హాజరు అయినారు, ఈ కళ్యాణ మహోత్సవానికి గ్రామ ప్రజలు హాజరై కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించారు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు తర్వాత అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

# సిమెంట్ రోడ్డు పనులు విజయవంతం.

మేకార్తి దినపత్రిక మార్చి 27 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామ అభివృద్ధికి మరోఓ పడింది. ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన సిమెంట్ రోడ్డు పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. దాదాపు 10 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఈ సిమెంట్ రోడ్డు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వాస్తవ రూపం దాల్చడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని కలిగిస్తోంది.జనగామ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మరియు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో 11వ వార్డులో ఈ సిమెంట్ రోడ్డు వేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రజిత వరేష్ , ఉపసర్పంచ్ బైకని కమలాకర్ 11వ వార్డు సభ్యురాలు సొంటె స్రవంతి కిరణ్ , 12వ వార్డు సభ్యుడు బండారు సతీష్ చేర్యాల మార్కెట్ ఏఎంసీ డైరెక్టర్ బైరగొనె భాను ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.ధర్మానికి, న్యాయానికి ప్రతీక అయిన శ్రీరాముల కళ్యాణం రోజున ఈ సిమెంట్ రోడ్ పడడం ఎంతో శుభపరిణామంగా భావిస్తూ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గ్రామ ప్రజల దీర్ఘకాల సమస్యను పరిష్కరించి, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు.

# ముస్లిం సోదరులు హనుమాన్ మాల స్వాములకు పాలు, పండ్లు పంపిణీ

మేకార్తి దినపత్రిక మార్చి 27
గంభీరావుపేట మండల రిపోర్టర్



గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో మతసౌహార్ధానికి ప్రతీకగా నిలిచే హృద్యమైన సంఘటన చోటుచేసుకుంది. హనుమాన్ మాల ధరించి దీక్షలో ఉన్న స్వాములకు నర్మాల గ్రామానికి చెందిన ముస్లిం సోదరులు సేవాభావంతో పాలు, పండ్లు పంపిణీ చేసి తమ విశాల హృదయాన్ని చాటుకున్నారు.ముస్లిం కమిటీ అధ్యక్షుడు షేక్ షబ్బీర్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముస్లిం యువకులు, పెద్దలు సమూహంగా పాల్గొని స్వాములకు స్వయంగా పాలు, పండ్లు అందజేశారు. స్వాములు కూడా ఈ సేవా కార్యక్రమాన్ని హర్షిస్తూ ముస్లిం సోదరులపై కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా షేక్ షబ్బీర్ మాట్లాడుతూ, "మనం అందరం ఒకే సమాజానికి చెందినవారమే. మతాలు వేర్వేరు అయినా మనసులు ఒక్కటే. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రేమ, ఐక్యతను పెంపొందించుకోవడం చాలా అవసరం" అని తెలిపారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ, నర్మాల గ్రామం ఎప్పటి నుంచో మతసౌహార్దానికి నిలయంగా ఉందని, హిందూ--ముస్లిం సోదరులు కలిసి పండుగలు, సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుందని చెప్పారు.ఇలాంటి సంఘటనలు సమాజానికి మంచి మార్గదర్శకంగా నిలుస్తాయని, మత భేదాలు మనుషుల మధ్య విభేదాలకు కారణం కాకూడదనే సందేశాన్ని స్పష్టంగా చాటుతున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.మొత్తానికి, నర్మాల గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమం మానవత్వం, ప్రేమ, సోదరభావానికి ప్రతీకగా నిలిచి అందరికీ ఆదర్శంగా నిలిచింది.ఈ సందర్భంగా దుబ్బ హనుమాన్ దేవాలయం కమిటీ అధ్యక్షులు రాజబోయిన అంజనేలు,ఉప సర్పంచ్ సుదర్శన్,కోశాధికారి మధు, సభ్యులు రాము,రాజు, నర్సింలు, కిషోర్,ముస్లిం సోదరులు మహమ్మద్ ఖాసీం, కమిటీ కోశాధికారి సమీర్,వసిఉల్లాహ్,జాహేద్,రెహాన్, తదితరులు ఉన్నారు.

# పందుల నుండి మా పంటలను కాపాడండి రైతన్న ఆవేదన

**- పందుల యజమానిపైచర్య తీసుకోవాలంటూ. రైతన్న**





మేకార్తి దినపత్రిక మార్చి 27 గంభీరావుపేట మండలం రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో
ఊరు లోపల కాదు ఊరు బయట కూడా పందులు బీభత్సం చేస్తున్నయంటూ ఓ రైతు ఆవేదన వాటి ఆగడాలు భరించలేని స్థాయిలో ఉన్నాయని గ్రామీణ పట్టణ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు, అంతే కాకుండా గంభీరావుపేట మండల కేంద్రంలోని రైతుల కష్టాలు అంతా ఇంతా కాదు చేతికేందే సమయంలో వరి పంట కాస్త, పందులు నష్టం చేస్తున్నయంటూ రైతులు వాపోతున్నారు, ప్రొద్దున నుండి రాత్రి సాయంత్రం దాకా కావాలి కాసిన వాటి ఆగడాలు ఎక్కువ కావడంతో వరి పంట వేసిన రైతులు లబోదిబోమంటున్నారు. వరి పొట్ట దశ వచ్చేసరికి సరైన టైంలో పందులు నష్టం చేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని దీన్ని అరికట్టడం ఎలా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, వివరాల్లోకెళ్తే రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలకేంద్రంలోమారవేణి మహేష్ దాదాపు 5 ఎకరాల వరి పంట వేసినాడు ప్రొద్దున నుండి సాయంత్రం వరకు ఎంత కావాలి కాసిన వరి పంట నష్టం చేశాయని, ప్రభుత్వం ఆలోచన చేసి పందుల నుండి పంట నష్టాన్ని అరికట్టాలని లేకపోతే నాలాంటి రైతులు ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరారు ఇప్పటికైనా పందుల యజమానిపై తహసిల్దార్, ఎస్సై చర్యలు తీసుకోవాలని కోరారు.

# రామోజీపేట రాములోరి లగ్గం





సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఇల్లంతకుంట మండల కేంద్రంలోని రామోజీపేట శ్రీ సీతరాముల కల్యాణం రుక్మభట్ల సీతరామశర్మ ఆధ్వర్యంలో భక్తజన సందోహంతో కిక్కిరిసింది. జంగారెడ్డి పల్లే శ్రీ రామలింగేశ్వర ఆలయంలో, రేపాక రామాలయం, వల్లంపట్ల, కేశన్నపెల్లే, వెల్జీపూర్, వెంకట్రావ్ పల్లే, అనంతారం తో పాటు పలు ఆలయాల్లో రాములోరి లగ్గం ఘనంగా జరిగింది. వేద పండితులు, వేద మంత్రాల సాక్షిగా సీతారాముల కళ్యాణ మహోత్సవం, జనసందోహం నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద ఎత్తున మహిళలు ఆలయంలో పూజలు నిర్వహించరూ.

# బెల్ట్ షాపులపై కఠిన చర్యలు.

మేకార్తి దినపత్రిక మార్చి 27
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఆదేశాల మేరకు జిల్లాలో అక్రమ మద్యం విక్రయాలపై ప్రత్యేక బృందాలు నిర్వహించిన తనిఖీల్లో కుకునూరుపల్లి మరియు కొమురవెల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహిస్తున్న నాలుగు బెల్ట్ షాపులను పట్టుకొని నలుగురు నిందితులపై కేసు నమోదు చేయడమైనది.

లి కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధి మంగోల్ గ్రామంలో నిర్వహించిన తనిఖీల్లో రెండు బెల్ట్ షాపులను గుర్తించి, అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు 1.ముష్ణం సురేష్(32) తండ్రి: బాలమల్లు, ముష్ణం 2.నరసింహులు ( 32 సం)తండ్రి: బాలమల్లు కేసు నమోదు చేయడం జరిగింది. కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధి: గురువన్నపేట గ్రామంలోని రెండు బెల్ట్ షాపులపై దాడి చేసి ఇద్దరు వ్యక్తులైన 1.బుడిగె రాములు (తండ్రి: బాలయ్య, 60 సం॥), 2.బ్రాహ్మణపల్లి కనకయ్య (తండ్రి: రామయ్య, 55 సం॥), కేసు నమోదు చేయడం జరిగింది. ఎక్సైజ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ జిల్లాలో బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. అక్రమంగా మద్యం విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.యువత మద్యం మహమ్మారికి బానిస కాకుండా తల్లిదండ్రులు నిరంతరం గమనిస్తూ, వారిని సరైన మార్గంలో నడిపించాలని కోరారు. గ్రామాల్లో ప్రజలు మద్యానికి బానిసలు అవ్వకుండా చూడటంలో గ్రామ పెద్దలు చొరవ తీసుకోవాలని సూచించారు. సిద్ధిపేట పోలీసులు కేవలం నేర నియంత్రణకే పరిమితం కాకుండా, యువత ఉజ్వల భవిష్యత్తు కోసం "సిద్ధిపేట పోలీస్ ఉద్యోగ మిత్ర- మెగా జాబ్ మేళా" అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారనీ, ఇందులో భాగంగా ఇప్పటి వరకు 100 కంపెనీలు ముందుకు వచ్చాయని , ఈ అవకాశాన్ని యువత ఉపయోగించుకోవాలని సూచించారు. త్వరలో జరగనున్న ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా ఫిజికల్ ఈవెంట్స్ ట్రైనింగ్ (శారీరక దారుఢ్య శిక్షణ) నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సీపీ తెలిపారు.
యువత వ్యసనాలకు దూరంగా ఉండి, పోలీస్ శాఖ కల్పిస్తున్న ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని గౌరవప్రదమైన ఉద్యోగాల్లో స్థిరపడాలని పిలుపునిచ్చారు.చట్టవిరుద్ధమైన పనులకు పాల్పడితే వదిలిపెట్టబోమని, ప్రజలు మరియు యువత సిద్ధిపేట పోలీసులకు సహకరించాలని కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపిఎస్ కోరారు.

# శ్రీగాద గ్రామ లో కేటీఆర్ సహకారంతో సీసీ కెమెరాలను ప్రారంభించిన కొండూరి రవీందర్ రావు

మేకార్తి దినపత్రిక మార్చి 27 గంభీరావుపేటమండల రిపోర్టర్





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని శ్రీ గాథ గ్రామంలో కేటీఆర్ సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్ వేముల విజయలక్ష్మి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాన్ కప్ డైరెక్టర్ కొండూరు రవీంద్రరావు ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో అడిగిన వెంటనే రెండు లక్షల రూపాయలు సీసీ కెమెరాలకు ఆర్థిక సహాయం చేశారన్నారు రానున్న రోజుల్లో గ్రామ పంచాయతీ కూడా ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేముల విజయలక్ష్మి మహేందర్ గౌడ్.. సెస్ డైరెక్టర్ నారాయణరావు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటస్వామి గౌడ్ కొత్తపల్లి సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్ . నాయకులు మాణిక్యరావు ఉప సర్పంచ్ రాజేశ్వరరావు సభ్యులు పర్చాగౌడ్ సంతోష్ దాసు రామచంద్రం గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు

# భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం

**- తిరుకల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా.**

మేకార్తి దినపత్రిక మార్చి 27 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ



ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా ఈ వేడుకలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. స్వామి వారిని దర్శించుకుని ఆశీర్వచనం తీసుకున్నారు. మిథిలా స్టేడియంలో జరిగిన ఈ తిరుకల్యాణ మహోత్సవంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు , కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస రెడ్డి , ధనసరి అనసూయ సీతక్క , వాకిటి శ్రీహరి ఇతర ప్రజా ప్రతినిధులు, డీజీపీ శివధర్ రెడ్డి ఉన్నతాధికారులు, అశేషంగా భక్తులు పాల్గొన్నారు.శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ విస్తరణ కోసం తొలిదశ 351 కోట్లతో అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి భూమిపూజ నిర్వహించారు. ఇందులో 180 కోట్లతో ఆలయ విస్తరణ, మౌలిక సదుపాయాల కల్పన, ?96 కోట్లతో ఆలయ పరిసరాల అభివృద్ధి, 75 కోట్లతో గోదావరి ఘాట్ అభివృద్ధి వంటి పనులు చేపట్టనున్నారు.

# ఘనంగా సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవం కార్యక్రమం

**- హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో**



మేకార్తి దినపత్రిక మార్చి 27

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పట్టణంలో మంగళగడ్డ హనుమాన్ ఆలయంలో శ్రీరామ నవమి సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సీతారాముల స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించి,కళ్యాణం మహోత్సవ వేడుకలను అర్చకులు వేద పండితులు భక్తిశ్రద్ధలతో శుక్రవారం 10 గంటల 30 నిమిషాలకు అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా స్వామివారి ప్రధాన వీధుల గుండా సీతారామ స్వామినీ ఊరేగింపుగా గ్రామ ప్రజలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రామనామ స్వరంతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళగడ్డ హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి అనంతరం అన్నప్రసాదాలు అందించారు కార్యక్రమంలో భక్తులు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# శ్రీ సీతారామ దివ్య చరితం మంజుల పత్తిపాటి

మేకార్తి దినపత్రిక మార్చి 27
జనకాత్మజా జానకీ జగదంబ రూపిణి జ్యోతిర్మయి,శుభలక్షణ శోభితాంగి శశిముఖి శాంతస్వరూపిణి;రఘువంశ తిలకుడైన రాముని దయరత్నమై, భువనమంత వెలుగొందె భక్తజన పావన సౌభాగ్యము! మృదుమందహాస విహారిణి మానస సరస్సు కమలమై,మంగళ గుణగణ గర్భిణి మాతృస్వరూపిణి మాధుర్యమై; అరణ్యాంతర గాఢవిపినమున అనుబంధమై నిలిచినది, అనురాగ దీప్తి సాక్షిగా అచంచల సత్యసంకల్పమై! రామో విగ్రహవాన్ ధర్మో రమణీయ గుణసాగరో, సీతా సహచర్యమున్ సదా సౌమ్యమూర్తి సుపావనుడు;సముద్రం సైతం సంభ్రమించు శౌర్య గంభీర వైభవం,సేతుబంధ కీర్తి సాక్షిగా సాగరమే స్తుతించెను!విరహాగ్ని వేడిలోనూ విశ్వాస దీప్తి



మాయంకాక,సీతా హృదయం సత్యసింధు స్ఫటికమై నిలిచెను;రాముని నామస్మరణే రక్షణమై మార్గదర్శిగా,ధర్మదీపికగా దివ్యదాంపత్య గాథను నిలిపెను!అశోకవాటికలో ఆర్తిగా నిలిచిన ఆ మంగళ రూపం,అమృతధారల కన్నీరై ఆకాశమున్ పలికె గాథ;ఆ దుఃఖ గాఢతను చీల్చి ఆంజనేయుని దర్శనముతో,ఆశల చిగురులు విరిసె ఆత్మవిశ్వాస సాక్షిగా!లంకాపురి లయగర్జనలో రామబాణ జ్వాలలతో,దశముఖ దర్ప దహనమై ధర్మజయం ఘోషించగా;సీతా రాముల కలయికలో సర్వలోక మంగళ గానం,సత్యసంధాన సౌభాగ్యమై సకలజన హృదయముల నిండె!శ్రీరామ సీతల నామమిదే శాశ్వత మంత్రస్వరూపము, చిత్తశుద్ధి చెలిమెలై చిగురించే చైతన్య దీపము; భక్తి పరవశ తరంగిణిలో భవసాగరము దాటించు, పరబ్రహ్మ సాక్షాత్కార పథమిదే పావన సత్యము చైత్రమాస శుక్లపక్ష నవమి పుణ్యకళ్యాణ పర్వదినంబున,సేవాసౌభాగ్య సుధాసింధువై నా చిత్తమున్ పరిపూర్ణమై;మంజుల పత్తిపాటి మృదులకరాంబుజములందు శ్రీ సీతారామ కల్యాణ కృత్యము సుగంభీరమై సాగుచుండగా,కరుణామయ! కటాక్ష కృపాప్రవాహమే కలిగించితివి ఈ మహాభాగ్యమున్ రామయ్య!భక్తి పరవశ హృదయంతో శరణాగతి సమర్పించగా,జన్మార్థక పరమసాఫల్యమై జయనినాదములై విరిసె!శ్రీ సీతారామ చరణారవింద సేవాసుధా ప్రసాదమున్ స్ఫూర్తి సింధువై,మంజుల కలమున్ కళామాత కృపతో పద్యరత్నాల వికాసమై;భక్తహృదయ భావసుమాల వాక్సుధా ప్రవాహమున్ వెలిగించగా,సీతారామ కటాక్షమే ధన్యజీవిత సత్యమై నిలిచె! శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ శుభాకాంక్షలు! రచన: మంజుల పత్తిపాటి మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్,చరవాణి 9347042218 యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రం.

# దుర్గంధంలో డ్రైనేజీ మురికి కాలువ.

- పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు.
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పోతిరెడ్డిపల్లి ప్రజలు.

మేకార్తి దినపత్రిక మార్చి 27
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామ 8వ వార్డులో ఉన్న మురికినీటి కాలువ పూర్తిగా నిండిపోయి దుర్గంధం వెదజల్లుతుందని ఈ విషయమై పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిలకు మొరపెట్టుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ దారి గుండా గ్రామ ప్రజలు, రైతులు నిత్యం వస్తూ వెళ్తుంటారు. డ్రైనేజీ కాలువ అస్తవ్యస్తంగా మారడంతో దుర్వాసనతో దోమలు, చీడపురుగులు విజృంభిస్తుండడంతో డెంగ్యూ మలేరియా వ్యాధులు వచ్చే ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మురికినీటి కాలువ సరఫరా అయ్యే విధంగా చర్యలు చేపట్టి శుభ్రం చేయాలని కోరుతున్నారు.

# ఘనంగా సీతా రాముల కళ్యాణ మహోత్సవం వేడుకలు

మేకార్తి దినపత్రిక మార్చి 27 సిద్దిపేట్ రిపోర్టర్ ముత్యం రెడ్డి
సిద్దిపేట పట్టణం లోని లహరి హైటెక్ హోమ్స్ లో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా శుక్రవారం రోజున జరిగింది.కమనీయ కళ్యాణానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించరు. సీతా రాముల వారి కళ్యాణం కోసం కాలనీ ప్రెసిడెంట్ పుల్లూరి త్యాగరాజు, కాలనీ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేసారు.సాయంత్రం వేల సీతా రాములా పల్లకి సేవ ఘనంగా జరిపారు. ఈ సందర్బంగా కాలనీ వాసులు రాముల వారి కళ్యాణం సందర్బంగా ఏర్పాట్ల పట్ల కాలనీ వాసులు ఆనందించారు.





# ఆశ్వారావుపేట ఏరియా ఆసుపత్రిలో టిఫ్ఫా స్కాన్ సేవలు ప్రారంభం

మేకార్తి దినపత్రిక మార్చి 27
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆశ్వారావుపేట ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు అత్యంత అవసరమైన టిఫ్ఫా (టిఫ్ఫా ) స్కాన్ సేవలు త్వరలో అందుబాటులోకి రానున్నాయని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాధా రుక్మిణి తెలిపారు.టిఫా స్కాన్ ద్వారా గర్భిణి మహిళలు కడుపులో పెరుగుతున్న పిండం యొక్క స్థితి గతులు, రుగ్మతలు,ఎదుగుదల వంటి విషయాల ముందుగానే తెలుసుకునే అవకాశం ఉందన్నారు.ఆసుపత్రిలో ఇటీవల రేడియాలజిస్ట్ను నియమించడంతో పాటు టిఫ్ఫా స్కాన్ యంత్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు. ప్రతి మంగళవారం ఈ స్కాన్ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఇప్పటి వరకు గర్భిణీలు టిఫ్ఫా స్కాన్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. దీనివల్ల సమయం, డబ్బు రెండూ నష్టపోయేవారని పేర్కొన్నారు. ఇప్పుడు స్థానికంగానే ఈ సేవలు అందుబాటులోకి రావడంతో ఆ సమస్యకు పూర్తిగా పరిష్కారం లభించినట్లు తెలిపారు.ఆశ్వారావుపేట ఎమ్మెల్యే



జారే ఆదినారాయణ, భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ , డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు సహకారంతో ఆసుపత్రిలో ప్రసూతి సేవలను బలోపేతం చేయడానికి చేపట్టిన చర్యల ఫలితంగా ప్రసవాలు, శస్త్రచికిత్సల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు.టిఫ్ఫా స్కాన్ సేవలు ప్రారంభమవడంతో పేద రోగులకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఖర్చు అయ్యే సుమారు రూ. 2,000 నుంచి 3,000 వరకు ఆదా అవుతుందని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నాణ్యమైన మరియు ఖరీదైన టిఫా స్కాన్ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు వినియోగించుకోవాలని డా. రాధా రుక్మిణి కోరారు.

# ఘనంగా శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవం వేడుకలు

- హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో



ముస్తాబాద్/ మార్చ్ 27మేకార్తి దినపత్రిక
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పట్టణంలో మంగళగడ్డ హనుమాన్ ఆలయంలో శ్రీరామ నవమి సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సీతారాముల స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించి,కళ్యాణం మహోత్సవ వేడుకలను అర్చకులు వేద పండితులు భక్తిశ్రద్ధలతో శుక్రవారం 10 గంటల 30 నిమిషాలకు అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా స్వామివారి ప్రధాన వీధుల గుండా సీతారామ స్వామినీ ఊరేగింపుగా గ్రామ ప్రజలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రామనామ స్వరంతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళగడ్డ హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి అనంతరం అన్నప్రసాదాలు అందించారు కార్యక్రమంలో భక్తులు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అసెంబ్లీలో రామగుండం సమస్యలపై గళమెత్తిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్

- 7 వేల మందికి పట్టాలు ఇవ్వాలి ఇందిరమ్మ కాలనీలకు భూమి కేటాయించాలి
- ఎమ్మెల్యే ప్రయత్నాలకు హర్షం వ్యక్తం చేస్తున్న సుతారి లక్ష్మన్ బాబు, మంథేన వెంకటేష్



మేకార్తి దినపత్రిక మార్చి 27
రామగుండం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తన ప్రధాన ఎజెండా అని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ స్పష్టం చేశారు. శాసనసభలో మాట్లాడిన ఆయన, గోదావరిఖని పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న సింగరేణి కార్మిక కుటుంబాల సమస్యలను ప్రస్తావించారు.గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సింగరేణి భూముల్లో నివసిస్తున్న సుమారు 18 వేల కుటుంబాలకు పట్టాలు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఆ సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మేలు ఇప్పటికీ ప్రజల మనసుల్లో నిలిచిపోయిందన్నారు.ఇప్పటికీ సుమారు 7 వేల మంది అర్హులు పట్టాలకు ఎదురుచూస్తున్నారని, వారికి తక్షణమే పట్టాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అసెంబ్లీలో కోరినట్లు తెలిపారు.అదే విధంగా పేద, మధ్యతరగతి కుటుంబాల స్వంత ఇంటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం అవసరమైన భూమిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ కాలనీలు ఏర్పాటు చేస్తే అర్హులైన పేదలకు ఇళ్లు నిర్మించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే చేస్తున్న ఈ కృషిపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఓబీసీ విభాగం రాష్ట్ర నాయకుడు సుతారి లక్ష్మన్ బాబు, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంథేన వెంకటేష్ తెలిపారు.నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి, నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో విశేష ఆదరణ పెరుగుతోందన్నారు.ప్రభుత్వ ప్రజా పాలన కొనసాగుతున్న నేపథ్యంలో ఎలాంటి ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీదే విజయం అని విశ్వాసం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో రామగుండం నుంచి రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ను భారీ మెజారిటీతో గెలిపిస్తారని తెలిపారు.

# వేములవాడలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ వేడుక

మేకార్తి దినపత్రిక, మార్చ్ 27 వేములవాడ
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీరామనవమి సందర్భంగా ఆలయ పార్కింగ్ ప్రాంగణంలోని శివార్చన వేదికపై శ్రీ సీతారాముల స్వామివారి కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదికను రంగురంగుల పూలతో, మామిడి ఆకులు, అరటి తోరణాలతో అద్భుతంగా అలంకరించారు ఈ కార్యక్రమానికి కన్యాదాతలుగా మరింగంటి విజయసారథికర్ణ దంపతులు పాల్గొన్నారు. ఈ కళ్యాణోత్సవాన్ని దర్శించేందుకు రాష్ట్ర నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు తరలివచ్చినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ గారు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని విధాలుగా సదుపాయాలు కల్పించారు. కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నప్రసాదం అందజేశారు.



# దగ్గి ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ..

మేకార్తి దినపత్రిక మార్చి 27
కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం దగ్గి గ్రామంలో 12 సంవత్సరాల తర్వాత తిరిగి తెరచుకున్న పాఠశాలను సందర్శిం జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ సభ్యులు పాఠశాలను సందర్శించి వాటి పరిసరాలను పరిశీలించి పాఠశాల తిరిగి పున ప్రారంభం కావడానికి కృషి చేసినటువంటి కలవరాలు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ విష్ణువర్ధన్ రెడ్డి ని అభినందించి వారిని సన్మానించడం జరిగింది రాష్ట్రంలో మూతబడుతున్న స్కూలును రక్షించడం కోసం పాఠశాలలను కాపాడుకునే ప్రయత్నంలో భాగంగా సదాశివ నగర్ మండలంలోని దగ్గి గ్రామ పాఠశాలను సందర్శించడం జరిగింది పాఠశాల తిరిగి పున ప్రారంభం కావడం ఎంతో అభినందనీయమని కమిటీ సభ్యులు పేర్కొనడం జరిగింది. పాఠశాలను సందర్శించిన వారిలో విద్యాపరీక్షణ కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షుడు కే శ్రీనివాస్ విద్య పరీక్ష కమిటీ జిల్లా అధ్యక్షులు చింతల లింగం, సహా అధ్యక్షులు విజయరామరాజు, అదనపు ప్రదాన కార్యదర్శి పి అంజయ్య, కార్యదర్శి జి విట్టల్, కలవరాలు ప్రధానోపాధ్యాయులు,విష్ణువర్ధన్ రెడ్డి,, మరియు దగ్గి గ్రామ సర్పంచ్, సి ఆర్ పి నందు రావు పాల్గొన్నారు.





# కోనాపూర్ గ్రామం నుంచి బిజెపి బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరిక..

మేకార్తి దినపత్రిక మార్చి 27



కామారెడ్డి నియోజకవర్గ జిల్లా కేంద్రంలోని బిబిపేట మండలం కొనాపూర్ గ్రామానికి చెందిన బిజెపి బిఆర్ఎస్ నాయకులు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి బిఆర్ఎస్ యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై బిజెపి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామాలు చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని దిమా వ్యక్తం చేశారు. బిజెపి పార్టీ యువకులు రేవంత్ రెడ్డి పాలన బాగుంది అని చూసి మేము పార్టీలోకి జేన్ అవుతున్నామని తెలిపారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి అభ్యర్థులను గెలిపించుకునేలా కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు గడ్డమీద మహేష్ సాయిబాబా బట్టు అరుణ్ తాటి స్వామి చెన్నగారి ప్రవీణ్ గౌడ్ మొగిలి రాజు గరిగే స్వామి కాటం స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరతలేదు

- ప్రజల అవసరాలకు అనుగుణంగా నిలువలు ఉన్నాయి
- కలెక్టర్ గరిమ అగ్రవాల్

మేకార్తి దినపత్రిక, మార్చి 27 - రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా జిల్లాలో సిలిండర్ల నిల్వలు ఉన్నాయని తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలు పడవద్దని, వదంతులు నమ్మవద్దని సూచించారు. గృహ వినియోగదారులు తొందరపడి గ్యాస్ బుక్ చేసుకోవద్దని తెలిపారు.తమ అవసరాలకు అనుగుణంగా గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. గ్యాస్ సిలిండర్ పక్కదారి పట్టినా.. బ్లాక్ దందా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎల్‌పీజీ గ్యాస్ సరఫరా విషయమై జిల్లాలో కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్‌కు సంబంధించిన సమస్యలు ఎదురైతే వినియోగదారులు 80084 29738 ఫోన్ నంబర్‌కు సంప్రదించి తమ ఫిర్యాదులను తెలియ జేయవచ్చని పేర్కొన్నారు.ఎల్‌పీజీ గ్యాస్ సరఫరా, పంపిణీకి సంబంధించిన సమస్యలను పర్యవేక్షించడంతోపాటు వినియోగదారుల ఫిర్యాదులను స్వీకరించి, పరిష్కరించే చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.కంట్రోల్ రూమ్‌లో నమోదు అయ్యే ఫిర్యాదులను సంబంధిత అధికారులు, ఎల్‌పీజీ గ్యాస్ ఏజెన్సీలకు తెలియజేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు నిరంతరం నిఘా

- మూడు నెలల్లో 45 కేసులు నమోదు
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

మేకార్తి దినపత్రిక, మార్చ్ 27 రాజన్న సిరిసిల్ల ప్రతినిధి



జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టే దిశగా పోలీసు యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టి నిఘాను కఠినతరం చేసి నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇసుక త్రవ్వకాలు, రవాణా చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.
ఈ మేరకు శుక్రవారం రోజున ఒక ప్రకటన జారీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వచ్చేనెల ఒకటో తేదీ నుంచి మన ఇసుక వాహనం ద్వారా ఇసుక సరఫరా చేయాలని,అక్రమంగా ఇసుక రవాణా చేసిన ,నిల్వలు ఉంచిన వారిపైనా కేసులు నమోదు చేసి,సంబంధిత వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు.గడిచిన మూడు నెలల వ్యవధిలో జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై వరుస దాడులు నిర్వహించి మొత్తం 45 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ఇకపై కూడా అక్రమ ఇసుక రవాణాపై ఎలాంటి సడలింపు లేకుండా కఠినంగా వ్యవహరించాలని పోలీస్ స్టేషన్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.ఇసుక అక్రమ రవాణా లేదా అక్రమ నిల్వలపై ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అధికారులు తెలిపారు.

# గుజరాత్ తీరానికి 'జగ్ వసంత్'.. 42 వేల టన్నుల గ్యాస్‌తో రాక

మేకార్తి దినపత్రిక మార్చ్ ప్రతినిధి



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ భారత్‌కు మరో ఎల్‌పీజీ ట్యాంకర్ సురక్షితంగా చేరుకుంది. 'జగ్ వసంత్' అనే పేరు గల ఈ నౌక, 42,000 టన్నుల ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ తో శుక్రవారం గుజరాత్‌లోని కాండ్లా ఓడరేవుకు వచ్చింది. హర్మూజ్ జలసంధి మూసివేత భయాల నడుమ ఈ నౌక తన ప్రయాణ మార్గంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం గమనార్హం.సోమవారం 'పైన్ గ్యాస్' అనే మరో ట్యాంకర్‌తో కలిసి ప్రయాణం ప్రారంభించిన 'జగ్ వసంత్'.. సంప్రదాయ మార్గానికి బదులుగా ఖేష్మ్-లారక్ ఛానెల్ ద్వారా హర్మూజ్ జలసంధిని దాటింది. ఈ మార్గంలో ప్రయాణిస్తున్నప్పుడు తమను స్పష్టంగా భారతీయ నౌకలుగా గుర్తించేందుకు 'IND SHIP AND CREWµ, JGVASNTINDSHIPINDCRW వంటి సందేశాలను ప్రసారం చేశాయి. ఇరాన్ అధికారుల నుంచి ముందస్తు అనుమతితోనే ఈ నౌకలు ఇలా ప్రయాణించి ఉండొచ్చని నిపుణులు భావిస్తున్నారు.ఇటీవలి కాలంలో భారత్‌కు సురక్షితంగా చేరుకున్న మూడో ఎల్‌పీజీ ట్యాంకర్ ఇది. ఇప్పటికే 'శివాలిక్', 'నందా దేవి' అనే మరో రెండు నౌకలు గుజరాత్‌లోని ముంద్రా, వాడినార్ ఓడరేవులకు చేరుకున్నాయి. ఆ రెండు నౌకలు కలిపి 92,000 టన్నులకు పైగా ఎల్‌పీజీని తీసుకొచ్చాయి. 'జగ్ వసంత్' హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటిందని నౌకాయాన మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా ముందే వెల్లడించారు. ప్రస్తుతం కాండ్లా పోర్టుకు చేరిన ఈ నౌక నుంచి ఎల్‌పీజీ బదిలీ ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కానుంది.

# భద్రాచలంలో ఆద్యంతం వైభవోపేతంగా శ్రీ సీతారాముల కళ్యాణ వేడుక

- 351 కోట్లతో తొలిదశ దేవాలయ పునరాభివృద్ధి పనులు
- గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో కలిసి ఆలయ పునరాభివృద్ధి భూమిపూజలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మేకార్తి దినపత్రిక, మార్చ్ 27 ప్రతినిధి

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణ వేడుక ఆద్యంతం వైభవోపేతంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆధ్యాత్మిక వైభవాన్ని చాటిచెప్పేలా, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానాన్నిదక్షిణఅయోధ్యగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా ముందుగా భద్రాచలం దేవాలయ అభివృద్ధి మాస్టర్ ప్లాన్ లో భాగంగా రూ. 351 కోట్లతో చేపట్టనున్న తొలిదశ అభివృద్ధి పనులకు, గోదావరి పుష్కర ఘాట్ల నిర్మాణానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమిపూజ చేశారు. ఈ భూమిపూజలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు కొండా సురేఖ , వాకిటి శ్రీహరి గారితో కలిసి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2027లోరానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భద్రాచలం పునరాభివృద్ధి ప్రాజెక్టును ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. రూ.568 కోట్లతో మూడు దశల్లో అభివృద్ధి పనులు చేస్తుందన్నారు. రెండో దశలో రూ.108 కోట్ల నిధులను వెచ్చిస్తుందని తెలియజేశారు. దక్షిణ అయోధ్యగా, ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా భద్రచలాన్ని తీర్చిదిద్దాలని ప్రజాప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. శ్రీ సీతారామచంద్రులవారి ఆశీస్సులతో ఆలయాభివృద్ధి పనులు సజావుగా జరగాలని, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా విలసిల్లాలని



ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ఎంపీ బలరాం నాయక్ ఎమ్మెల్యేలు తెల్లం వెంకటేశ్వర రావు పాయం వెంకటేశ్వర్లు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమృద్ధిగా వర్షాలు పడాలి, పంటలు పండాలి

- ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- శ్రీ సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, తలంబ్రాలు వేములవాడలో అందజేత

మేకార్తి దినపత్రిక, మార్చ్ 27 వేములవాడ

శ్రీ సీతారాముల ఆశీస్సులతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు పడాలి, పంటలు పండాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. శ్రీ రామ నవమి సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న శివార్చన స్టేజి వద్ద శ్రీ సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, తలంబ్రాలు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. శ్రీ సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించామని తెలిపారు. శ్రీ సీతారాముల ఆశీస్సులతో రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలన్నారు. వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం: ప్రభుత్వ విప్ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి





ఆలయం వద్ద ఉన్న శివార్చన స్టేజీ వద్ద శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆయన మాట్లాడుతూ.. వేములవాడలో శ్రీ సీతారాముల కల్యాణం సంప్రదాయంగా వస్తుందని వివరించారు. కల్యాణానికి 50వేల భక్తులు వస్తారనే అంచనా మేరకు అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. పందిళ్లు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయించామని పేర్కొన్నారు. నూతన వేదిక వద్ద శ్రీ శివ, శ్రీ సీతారాముల కల్యాణం వేడుకలు దేవాదాయ శాఖ ఆద్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు అవుతున్నాయని వివరించారు. శ్రీ సీతారాముల ఆశీస్సులు రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.

# సేవతోనే రాజకీయ పదవులకు గుర్తింపు..

-డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు గంప ప్రసాద్ కు సన్మానం
-కామారెడ్డి రక్తదాత సమూహం ఆధ్వర్యంలో

మేకార్తి దినపత్రిక మార్చి 27

కామారెడ్డి జిల్లా కేంద్రంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియామకం అయిన గంప ప్రసాద్ ను రక్తదాతల సమూహ సభ్యులు సన్మానించి అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు



చేసిన సమావేశంలో రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు,గౌరవ అధ్యక్షుడు డాక్టర్ వేద ప్రకాష్, అధ్యక్షుడు జమీల్ అహ్మద్ లు మాట్లాడుతూ. సేవతోనే రాజకీయ పదవులకు గుర్తింపు వస్తుందని,కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడిగా గంప ప్రసాద్ ఎన్నో రక్తదాన సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని,వ్యక్తిగతంగా 25 సార్లు రక్తదానం చేయడమే కాకుండా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరాలను విజయవంతం చేయడం కోసం పనిచేయడం జరిగిందని, సామాజిక సేవ చేస్తున్న వ్యక్తులకు రాజకీయ పదవులు రావడం అభినందనీయమని దీనికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి కృతజ్ఞతలు తెలియజేస్తాను.

# యుద్ధం ఎఫెక్ట్ పెరగనున్న ఎం ఆర్ ఐ చార్జీలు

మేకార్తి దినపత్రిక, మార్చి ప్రతినిధి



ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం ప్రపంచవ్యాప్తంగా హీలియం కొరతను సృష్టించింది. దీనివల్ల భారత్ లోని వీ=× సేవలపై ఆందోళనలు పెరుగుతున్నాయి. వీ=× మాగ్నెట్లను చల్లబరచడానికి హీలియం చాలా అవసరం. ప్రపంచ హీలియం ఉత్పత్తిలో మూడింట ఒక వంతు ఖతార్ నుండే వస్తుంది. ఇరాన్ దాడుల్లో ఖతార్లోని గ్యాస్ తయారీ స్టేషన్ ధ్వంసం అవడంతో ఉత్పత్తి నిలిచిపోయింది. దీని ప్రభావంతో స్కాన్ ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. తక్షణ సంక్షోభం ఏదీ లేనప్పటికీ, పరిస్థితి ఇలాగే కొనసాగితే సేవల్లో అంతరాయం తప్పదంటున్నారు నిపుణులు

# ప్రభుత్వ సబ్సిడీని కొబ్బరి రైతులు వినియోగించుకోవాలి

- ఏకులపోతమ్మ కొబ్బరి సొసైటీ బోర్డ్

మేకార్తి దినపత్రిక మార్చి 27



దమ్మపేట మండలం మొద్దులగూడెం గ్రామంలో కేంద్ర ప్రభుత్వం సబ్సిడీతో మంజూరైన ఎరువులను కొబ్బరి రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొబ్బరి బోర్డు డిప్యూటీ డైరెక్టర్ మంజునాథ్ రెడ్డి మాట్లాడుతూ కొబ్బరి సాగు చేసే రైతులకు కేంద్ర ప్రభుత్వం హెక్టారు 42,000 విలువచేసి ఎరువలను ఉచితంగా పంపిణీ చేస్తుందని ఈ సబ్సిడీని కొబ్బరి రైతులందరూ ఉపయోగించుకోవాలని అలాగే కొత్తగా మొక్కలు వేసే రైతులకు మొక్కకు 350 రూపాయలు చొప్పున రైతు ఖాతాకు జమ చేయడం జరుగుతుందని, దమ్మపేట అశ్వరావుపేట మండలాలలో 1500 హెక్టార్లలో లో కొబ్బరి సాగు చేస్తున్నారని ఈ రైతులందరూ ఈ సబ్సిడీ వినియోగించుకోవాలని తెలియజేశారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com